అన్ని తరహా పోటీ పరీక్షలకు

మన తెలంగాణలో వెలువడిన తొలి కరెంట్ ఎఫైర్స్ బుక్

# BALU PUBLICATIONS



# తెలంగాణ రౌండప్ - 2015



TELANGANA STATE
POLICE
Duty
Honour
Compassion










కె. శ్రీనివాస్ చౌహాన్

MBA, M.Sc, M.A, B.Ed

Contact : 9866222461, e-mail : balupublications14@gmail.com

# తెలంగాణ రౌండప్-2015

(తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కరెంట్ ఎఫైర్స్‌తో వెలువడిన మొదటి పుస్తకం)


కె. శ్రీనివాస్ చౌహాన్
MBA, M.Sc., M.A, B.Ed.
SENIOR FACULTY
(పోటీ పరీక్షల శిక్షకులు)



BALU PUBLICATIONS
# Flat No. 206, Lorvens Complex, Beside ICICI Bank,
Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad - 500 060.
C : 9866222461, 9505502630 balupublications14@gmail.com

## ఈ సంచికలో...


| | | |
|---|---|---|
| 1. | తెలంగాణ సంక్షిప్తం | 1 |
| 2. | జూన్ నెలలోని కరెంట్ ఎఫైర్స్ | 6 |
| 3. | జులై నెలలోని కరెంట్ ఎఫైర్స్ | 29 |
| 4. | ఆగస్టు నెలలోని కరెంట్ ఎఫైర్స్ | 34 |
| 5. | సెప్టెంబర్ నెలలోని కరెంట్ ఎఫైర్స్ | 35 |
| 6. | అక్టోబర్ నెలలోని కరెంట్ ఎఫైర్స్ | 37 |
| 7. | నవంబర్ నెలలోని కరెంట్ ఎఫైర్స్ | 45 |
| 8. | డిసెంబర్ నెలలోని కరెంట్ ఎఫైర్స్ | 48 |
| | తెలంగాణ తొలి బడ్జెట్ సమగ్ర సమాచారం | |

# తెలంగాణ రౌండప్

- $15^{0}55^{1}$ - $19^{0}56^{1}$ **-ఉత్తర అక్షాంశాల మధ్య తెలంగాణ రాష్ట్రం విస్తరించి ఉన్నది.**

  $77^{0}15^{1}$ - $81^{0}021$ **-తూర్పురేఖాంశాల మధ్య విస్తరించి ఉంది.**

- 1948 సెప్టెంబర్ 17న 'ఆపరేషన్ పోలో' సైనిక చర్య ద్వారా హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేశారు.

- తరువాతి కాలంలో 1956 ఫిబ్రవరి 10న న్యూఢిల్లీలో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల మధ్య పెద్దమనుషుల ఒప్పందం జరిగింది. దీని ప్రకారం ఆంధ్ర, తెలంగాణలను కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పాటు చేశారు.

- ఆ తరువాత అనేక ఉద్యమాల అనంతరం 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి విడదీసి తెలంగాణను దేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పాటు చేశారు.

**తెలంగాణ రాజధాని హైదరాబాద్**

(10 సంవత్సరాల ఉమ్మడి రాజధాని)

- తెలంగాణలోని జిల్లాల సంఖ్య 10

| | | | |
|---|---|---|---|
| 1. హైదరాబాద్ | 2. రంగారెడ్డి | 3. ఆదిలాబాద్ | 4. నిజామాబాద్ |
| 5. నల్లగొండ | 6. వరంగల్ | 7. మెదక్ | 8. ఖమ్మం |
| 9. కరీంనగర్ | 10. మహబూబ్‌నగర్ | | |

**ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఖమ్మం జిల్లాలోని ముంపు ప్రాంతానికి చెందిన 7 మండలాలు**

| | |
|---|---|
| 1. వి.ఆర్.పురం | 2. వేలేరుపాడు |
| 3. కుక్కనూరు | 4. చింతూరు |
| 5. బూర్గంపాడు | 6. కూనవరం |
| 7. భద్రాచలంలోని కొంత భాగం | |

- తెలంగాణ విస్తీర్ణం 1,14,840 చ॥కి.మీ. (విస్తీర్ణం పరంగా దేశంలో 12వ స్థానంలో కలదు)
- భారతదేశ విస్తీర్ణంలో తెలంగాణ విస్తీర్ణశాతం దాదాపుగా 3.49 శాతం.

**విస్తీర్ణం పరంగా తెలంగాణలోని అతి పెద్ద జిల్లాలు**

1. మహబూబ్ నగర్ 2. ఆదిలాబాద్

**విస్తీర్ణం పరంగా తెలంగాణలోని అతి చిన్న జిల్లాలు**

1. హైదరాబాద్ 2. రంగారెడ్డి

## తెలంగాణ సరిహద్దులు గల రాష్ట్రాలు

**ఇతర రాష్ట్రాలతో సరిహద్దు గల జిల్లాల సంఖ్య 9.**

**మహారాష్ట్ర :** ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతో సరిహద్దు కలదు.

**ఛత్తీస్‌గఢ్ :** కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాలతో సరిహద్దు కలదు.

**కర్నాటక :** మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాలతో సరిహద్దు కలదు.

**ఆంధ్రప్రదేశ్ :** నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలతో సరిహద్దు కలదు.

- ఖమ్మం జిల్లాకు ఛత్తీస్‌గఢ్‌తోపాటు కొంత ఒరిస్సా సరిహద్దు ఉన్న సీలేరు బేసిన్ పరిధిలోని 7 మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం వలన ఒరిస్సా సరిహద్దు కేవలం ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే ఉంటుంది.

తెలంగాణ విస్తీర్ణం :1,14,840 చ.కి.మీ.

తెలంగాణ జనాభా : 3.51 కోట్లు

తెలంగాణ జిల్లాల సంఖ్య : 10

తెలంగాణ అక్షరాస్యత : 66.46 శాతం

తెలంగాణ స్త్రీ-పురుష నిష్పత్తి : 988

తెలంగాణ జన సాంద్రత : 307

వైశాల్యం పరంగా దేశంలో తెలంగాణ 12వ స్థానం.

**మానవాభివృద్ధిలో తెలంగాణ :**

- మానవాభివృద్ధి సూచీలో (హెచ్ఐడీ) తెలంగాణ స్థానం మెరుగ్గా ఉంది.

2004-05లో 13వ స్థానం.

2011-12లో 10వ స్థానంలో ఉంది.

అక్షరాస్యత: రాష్ట్రంలో అక్షరాస్యత 66.46 శాతానికి (2011 జనాభా లెక్కల ప్రకారం) పెరిగింది. జాతీయ అక్షరాస్యత శాతం 72.99 శాతం.

## జూన్ నెలలోని కరెంట్ ఎఫైర్స్

**మన రాష్ట్రం, మన పాలన, ఇది తెలంగాణకు నవోదయం !!**

అరవై ఏళ్ల చీకట్లను చీల్చుకొని దూసుకొచ్చిన స్వేచ్ఛా కిరణం ! వేయి మందికి పైగా అమరవీరుల స్ఫూర్తి జ్వలిస్తుంటే.. నాలుగు కోట్ల మంది ప్రజలు నిశీది వీధుల్లో కాంతిరేఖలను అనుభూతించిన అపూర్వ సందర్భం! సంబురం.. సంరంభం.. ! ఉల్లాసం.. ఉత్సాహం.. పట్టపగ్గాల్లేని ఆనందం ! తెలంగాణ గజ్జె పది జిల్లాల్లోనూ ఘల్లుమన్నది ! స్వేచ్ఛను ప్రకటించింది తెలంగాణ దప్పు ! జాతిని జాగృత పరిచిన గీతాల జన జాతర ! గుండెలు నిండిన ఆత్మగౌరవం ! పోరాడితే పోయిందేమీ లేదు.. !

వలస పాలన సంకెళ్లు తప్పు ! అవును.. మన స్వప్నం నిజమైంది ! కొన్ని రుధిర ధారలు.. మరికొన్ని అగ్ని జ్వాలలు పునీతం చేసిన గడ్డ ఇది ! లక్షల మంది త్యాగాల పునాదులపై ఆవిష్కృతమైన జనసౌధమిది ! ఇప్పుడిది విముక్త తెలంగాణం మాగాణం ! జూన్ రెండు తొలి ఘడియ.. భారతదేశ చిత్ర పటంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం ! ఇప్పుడిక మన రాష్ట్రంలో మనం ! ఈ అపురూప సందర్భాన్ని పది జిల్లాలు ప్రణమిల్లి స్వాగతించాయి! ఊరూవాడా.. పల్లె పట్నం తన్మయత్వంతో ఊగిపోయాయి ! జై తెలంగాణ నినాదాలు.. పటాకుల మెరుపులతో తెలంగాణ ప్రగతిబాట జాజ్వాలమైంది !

- **తెలంగాణలో జూన్ 2 రాష్ట్రపతి పాలన ఎత్తివేత**
- **జూన్ 2 న తెలంగాణ ఆవిర్భావం.**
- **తెలంగాణ గవర్నర్‌గా.. నరసింహన్ ప్రమాణం**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా ఈఎస్ఎల్ నరసింహన్ ప్రమాణం. ఉదయం 6.30 నిమిషాలకు రాజ్‌భవన్‌లో దర్బారు హాల్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కళ్యాణ్‌జ్యోతిసేన్ గుప్తా తెలంగాణ రాష్ట్రానికి గవర్నర్‌గా నరసింహన్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు.

- **తెలంగాణ పోలీసు బాస్‌గా అనురాగ్‌శర్మ**

తెలంగాణ రాష్ట్ర తొలి పోలీసు బాస్‌గా ఐపీఎస్ అధికారి అనురాగ్‌శర్మ బాధ్యతలు చేపట్టారు. 1982వ సంవత్సరం బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అనురాగ్‌శర్మను మొదట్లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేడర్‌కు కేటాయించారు. తన సర్వీసులో భాగంగా ఆయన రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల సూపరిండెంట్‌గా పనిచేశారు. గ్రేహౌండ్స్‌లో గ్రూప్ కమాండర్ (ఆపరేషన్స్)గా హైదరాబాద్ దక్షిణ మండలం డీసీపీగా, వరంగల్ రేంజ్ డీఐజీగా, ఇంటెలిజెన్స్ స్పెషల్ ఐజీగా బాధ్యతలు చేపట్టారు.

- **హైదరాబాద్ సీపీగా మహేందర్ రెడ్డి, తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా శివధర్‌రెడ్డి నియామకం**

ప్రస్తుతం మహేందర్ రెడ్డి ఇంటెలిజెన్స్ అదనపు డీజీపీగా ఉన్నారు. ఇక తెలంగాణ రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఐజీ బి. శివధర్‌రెడ్డికి పోస్టింగ్ ఇచ్చారు.

- **తెలంగాణ పీసీసీఎఫ్‌గా మిశ్రా**

తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (పీసీసీఎఫ్)గా ఎస్‌బీఎల్ మిశ్రా నియమితులయ్యారు.

- **రాజ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా శ్రీ కేసీఆర్ ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.**
  - ఆయనతోపాటు 11 మంది మంత్రుల ప్రమాణం.
  - పరేడ్ గ్రౌండ్స్‌లో ఆవిర్భావ ఉత్సవాల్లో జెండా ఎగురేసిన సీఎం..
  - జూన్ 2 మధ్యాహ్నం 12.57 ని॥లకు సి.యం. పదవీ బాధ్యతల స్వీకరణ.
  - తొలి మంత్రివర్గ భేటీలో సహచరులకు సి.యం.దిశానిర్దేశం చేశారు.
  - 9 నుంచి 14వ తేదీ వరకు అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు నిర్ణయం.

## మంత్రులు - శాఖలు

## ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు-శాఖలు మరియు వారి గురించి వివరణ

| | | |
|---|---|---|
| కే. చంద్రశేఖరరావు | : | సాధారణ పరిపాలన, విద్యుత్, ముఖ్యమంత్రి, మున్సిపల్-పట్టణాభివృద్ధి, బొగ్గు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ శాఖలు. |

**మంత్రులకు కేటాయించిన ఇతర శాఖలు**

| | | |
|---|---|---|
| ఎండీ మహ్మద్ అలీ | : | రెవిన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, ఉప ముఖ్యమంత్రి, సహాయ పునరావాస, అర్బన్ లాండ్ సీలింగ్. |
| టీ. రాజయ్య | : | వైద్యం, ఆరోగ్యం, ఉప ముఖ్యమంత్రి. |
| నాయిని నర్సింహారెడ్డి | : | హోం, జైళ్ళు, ఫైర్ సర్వీసెస్‌లు, సంక్షేమం, కార్మిక, ఉపాధికల్పన |
| ఈటెల రాజేందర్ | : | ఆర్థిక, ప్రణాళిక, చిన్న మొత్తాల పొదుపు, పౌర సరఫరాలు. |
| పోచారం శ్రీనివాసరెడ్డి | : | వ్యవసాయం, దాని అనుబంధ శాఖలు |
| టీ. హరీష్‌రావు | : | భారీ నీటిపారుదల, శాసనసభా వ్యవహారాలు, మార్కెటింగ్ |
| కేటీ రామారావు | : | పంచాయతీరాజ్, ఐటీ |

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Telangana+Roundup+2015**

* * *